**VISAKHAPATNAM APARTMENT RESIDENTS' WELFARE ASSOCIATION (VARWA)**

**Greater Visakha Resident Colony Associations' Federation (NIVAS)**

**Visakhapatnam** **Date: 12.06.2022**

# "పట్టణీకరణ - విశాఖ నగరాభివృద్ధి" పై

# జాతీయ సెమినార్

**"పట్టణీకరణ - విశాఖ నగరాభివృద్ధి" అనే అంశంపై  జాతీయ సెమినార్ ను డాబాగార్డెన్స్ లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం లో జూన్  11 వ తేదీన వార్వా- నివాస్ గా విజయవంతంగా నిర్వహించాము.**






మన విజ్ఞప్తిని మన్నించి గౌ. మేయర్ శ్రీమతి గొలగాని హరి వెంకట కుమారి గారు  విచ్చేసి సెమినార్ ను ప్రారంభించారు. విశాఖ నగరాభివృద్ధి కోసం నిష్ణాతులతో సెమినార్ నిర్వహించడంపై ఆమె హర్షం వ్యక్తం చేసారు. కరోనా కష్ట కాలంలో నగరాభివృద్ధి కొంత మేరకు కుంటుబడిందని, ప్రస్తుతం జీవీఎంసీ అభివృద్ధి చర్యలు తీసు కుంటున్నదని ఆమె చెప్పారు. విశాఖ నగరాభివృద్ధికి సెమినార్ చేసే సూచనలను స్వీకరిస్తామని అన్నారు. సెమినార్ విజయవంతం కావాలని ఆశిస్తూ శుభాకాంక్షలు అందజేశారు.




సెమినార్ కు విశిష్ట అతిథిగా విచ్చేసిన జీవీఎంసీ కమీషనర్  శ్రీ జి లక్ష్మీశ సెమినార్ జరుగుతున్న తీరును అభినందించారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా ఉండాలని, అదే సమయంలో భవిష్యత్తు లో నిలకడగా స్థిరాభివృద్ధి సాధించడం కూడా అవసరం అని, అటువంటి ఉన్నత లక్ష్యాలు సాధించడం కోసం ఈ సెమినార్ ఉపయోగ పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గడచిన 30 ఏళ్లలో నగరాభివృద్ధికి జీవీఎంసీ ఎన్నో రకాలైన పథకాలను చేపట్టిందని, నగరాన్ని కాలుష్య రహిత నగరంగా మార్పు చెయ్యడం కోసం నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించామని అన్నారు. వచ్చే ఏడాది కల్లా ప్లాస్టిక్ రహిత నగరంగా మారుస్తామని, దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. స్మార్ట్  సిటీ ప్రాజెక్ట్ కోసం దేశంలో 20 నగరాలను ఎంపిక చేశారని, వాటిలో మన విశాఖ కూడా ఉందని అన్నారు. నగరంలో  స్థిరమైన అభివృద్ధి కోసం జరుగుతున్న కృషిని గుర్తించి మన విశాఖ నగరాన్ని స్మార్ట్ సిటీ గా ఎంపిక చేశారని అన్నారు.

గౌ. మేయర్ గారికి, కమీషనర్ గారికి సభికులందరు ధన్యవాదాలు తెలిపారు.

దేశంలో ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, చెన్నై, కలకత్తా, హైదరాబాద్ వంటి నగరాల్లో జరుగుతున్న అభివృద్ధి, తద్వారా సంభవిస్తున్న అనుకూల ప్రతికూల అంశాలను  విశ్లేషించి, వీటిలో ఏ ఏ అంశాలు ప్రజలకు తోడ్పడతాయో అటువంటి అంశాలతో  నగర అభివృద్ధి ప్రణాళికలను  రూపొందించాలని వక్తలు ఉద్ఘాటించారు




సెమినార్ లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ N పురేంద్ర ప్రసాద్ కీలకోపన్యాసం చేశారు. 1991 లో దేశంలో ప్రారంభించిన నూతన ఆర్థికవిధానాలు పట్టణీకరణలో సమూల మార్పులు తెచ్చాయన్నారు. వరదలు, ప్రకృతి విపత్తులు, పర్యావరణ సవాళ్లను ఎదుర్కొనేలా దేశంలోని ప్రధాన నగరాలు ప్రణాళికాబద్ధం గా నిర్మించ లేదని,  అందుకే ముంబై, చెన్నై వంటి నగరాల్లో వరదలు భీభత్సం సృష్టిస్తున్నాయని, వాటిని ఎదుర్కొనే పరిస్థితిలో ఆయా నగరాభివృద్ధి సంస్థలు లేవని, ప్రజలు అనేక కడగండ్ల పాలవుతున్నారని అన్నారు. విశాఖ నగరానికి అపారమైన తీరప్రాంత వనరులున్నాయని, అన్ని కులాలు, తరగతుల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా వీటిని అభివృద్ధి చెయ్యాలని, లేదంటే రియల్ ఎస్టేట్ మాత్రమే అభివృద్ధి జరిగి ఉపాధి దెబ్బ తింటుందని హెచ్చరించారు. పట్టణాభివృద్ధికి సవాలుగా నిలిచే  అంశాలపై వార్వా నివాస్ పోరాడాలని అన్నారు.




న్యూ ఢిల్లీ నుండి వచ్చిన మరో ముఖ్య వక్త శ్రీ R అరుణ్ కుమార్. అయన అర్బన్ అఫైర్స్ పై పని చేస్తున్న ఢిల్లీ గ్రూప్ సభ్యులు. అయన మాట్లాడుతూ ఇక్కడ అమలవుతున్న సంస్కరణలు నగర ప్రజల అభివృద్ధికి గాక కార్పొరేట్ల లబ్ది కోసం ఉపయోగ పడుతున్నాయని అన్నారు. 1991 తరువాత అమలు చేస్తున్న సరళీకరణ విధానాల్లో భాగంగానే నగరాల్లో సంస్కరణలు అమలు అవుతున్నాయి. ఇవి ప్రజలను ప్రగతి లో భాగస్వాములను చెయ్యడం లేదు సరికదా, ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయని విమర్శించారు.




**Sri U Narayana Raju**




**Sri A Aja Sarma**



**Sri AK Balaji**



**Prof. K Padma**




**Dr. B Ganga Rao**




**Sri TV Nageswara Rao**

'నగరానికి నీటి సరఫరా' పై ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో SE గా రిటైరయిన శ్రీ యూ నారాయణ రాజు, 'పరిశ్రమలు - ఉపాధి కల్పన' పై ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి శ్రీ A అజ శర్మ, 'చిన్న

మధ్య తరగతి పరిశ్రమల భవిష్యత్తు' పై ఆటోనగర్ VASSAVI అధ్యక్షులు శ్రీ A కృష్ణ బాలాజీ, 'నగరంలో విద్య వ్యవస్థ - ఒక విశ్లేషణ' పై ఎకనామిక్స్ ప్రొఫెసర్ గా రిటైరయిన ప్రొ. K పద్మ, స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ పై 78 వ వార్డు కార్పొరేటర్ శ్రీ బి గంగారావు, వాయిస్ అఫ్ గాజువాక అధ్యక్షులు శ్రీ TV నాగేశ్వర రావు సెమినార్ లో ప్రసంగించారు.




సెమినార్ ప్రారంభానికి ముందుగా ఎంతో కాలం వార్వా కి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి, ఎన్నో సమస్యలపై పోరాడి, వార్వా నిర్మాణానికి కృషి చేసి ఇటీవల మరణించిన శ్రీ AV రమణ రావు చిత్రపటానికి వార్వా గౌరవాధ్యక్షులు ChLN శాస్త్రి పూలమాల వేసి నివాళు లర్పించారు.


Visakhapatnam City
ON 11TH JUNE 2022 AT


National Seminar



ఆద్యంతం ఆసక్తికరంగా జరిగిన ఈ సెమినార్ కి BB గణేష్, ChLN శాస్త్రి, పిట్టా నారాయణ మూర్తి అధ్యక్ష వర్గం గా వ్యవహరించారు. శ్రీ N ప్రకాష్ రావు వందన సమర్పణ తో సెమినార్ ముగిసింది.



సెమినార్ విజయవంతం కావడానికి ఎందరో సహకరించారు. సెమినార్ ద్వారా అనేక విషయాలను సవివరంగా తెలియజేసిన వక్తలు, ప్రధానంగా మన ఆహ్వానాన్ని మన్నించి ఎంతో దూరం నుండి

**వచ్చిన వక్తలు, సెమినార్ కి ప్రత్యక్షంగా, పరోక్షంగా పేపర్స్ సమర్పించిన వారు, సెమినార్ కి విచ్చేసిన ఆహుతులు, సెమినార్ కోసం ఆడిటోరియం మంజూరు చేసిన అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం యాజమాన్యానికి, సెమినార్ ఏర్పాట్లలో సహకరించిన ప్రతి ఒక్కరికి వార్వా నివాస్ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాము. సెమినార్ నిర్వహణ కు ఆర్థికంగా సహాయ పడిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు.**

**BB Ganesh, General Secretary, VARWA** (9440133400)

**Pitta Narayana Murty, General Secretary, Nivas** (9491789269).